ప్రజాశక్తి

బుధవారం 23 జులై 2025 పేజీలు 08

కర్నూలు నంద్యాల

మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం

- మహిళా సాధికారత పెంపునకు కృషి చేయాలి - రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ శైలజ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్/కర్నూలు హాస్పిటల్

మహిళా భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చట్టాలు రూపొందించడం జరిగిందని, వాటి పట్ల మహిళలు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో కలెక్టర్ రాజకుమారి గణియా ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది, కళాశాల అమ్మాయిలతో మహిళల సంక్షేమం, రక్షణ, భద్రత, హక్కులు, మహిళా సాధికారత అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయా అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం మహిళా కమిషన్ ప్రాధాన్యతలు, తీసుకుంటున్న చర్యలు తదితరాలపై అవగాహన కల్పించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...

ఫొటో గ్యాలరీని పరిశీలిస్తున్న శైలజ, నంద్యాల కలెక్టర్ జి.రాజకుమారి

రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతలు, మహిళల రక్షణ, భద్రత, సాధికారతలపై ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, మహిళలు, పిల్లల భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించడంలో భాగంగా కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ జిల్లాలో పర్యటించడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో మహిళలు, పిల్లల భద్రతకు రక్షణ కల్పించడం విషయంలో కూడా జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తోందన్నారు. నంద్యాల కొత్త జిల్లాగా ఏర్పాటయ్యాక ఇక్కడ శిశు గృహ, డిసిపియు యూనిట్, ఒన్ స్టాప్ సెంటర్ లేవని గత ఒక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అవన్నీ ఏర్పాటు చేసుకొని, మహిళా సంక్షేమ శాఖను బలోపేతం చేసుకుని ముందుకు వెళ్తున్నామని జిల్లా కలెక్టర్ మహిళా కమిషన్ ఛైర్ ఫర్సన్ కు వివరించారు. కొత్త జిల్లా అయినందున ఇంకా చాలా చోట్ల కార్యాలయాలలో బాత్రూములు, మరుగుదొడ్ల సమస్య ఉందని,దీనిని అధిగమించడానికి కూడా కషి చేస్తున్నామని మహిళలు, పిల్లల విషయంలో సంరక్షణ సంక్షేమం అంశాలపై రాష్ట్రస్థాయిలో ఒక అవగాహన సదస్సు నిర్వహించాలని చైర్ పర్సన్‌ను కలెక్టర్ కోరారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ జావలి మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని, మహిళలు, కాలేజీల్లో చదువుతున్న అమ్మాయిలు శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, వన్ స్టాప్ సెంటర్, సఖి ద్వారా మహిళల సంరక్షణకు పాటుపడుతున్నామన్నారు. కాలేజీలో చదువుతున్న అమ్మాయిలు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత నెంబర్ల నుంచి వార్త 3లో

రైతు సంక్షేమమే ధ్యేయం

- ప్రమాణ స్వీకార సభలో ఎమ్మెల్యే బీవీ

రైతు సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయ సహకార సంఘాల్లోని చైర్మన్లతో పాటు త్రిసభ్య కమిటీ సభ్యులు పని చేయాలని ఎమ్మెల్యే, పిఎసి సభ్యులు డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. గోనెగండ్లలోని సొసైటీ ఆవరణలో గోనెగండ్ల వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. వార్త 4వ పేజీలో

అంగన్వాడీలకు యాప్ కష్టాలు

- సమాచారం అప్‌లోడ్‌తో అవస్థలు

- సమయం సరిపోక ఇబ్బందులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

అంగన్వాడీ కార్యకర్తలు యాప్‌లతో సతమతవుతున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థుల హాజరు, గర్భవతులు, బాలింతలు సంబంధించి పోషకాలతో పాటు పిల్లలకు అందించే ప్రతి ఒక్కటీ ఆన్లైన్ యాప్స్ ద్వారా సమాచారాలు అప్లోడ్ చేసి ఆన్లైన్లో తప్పక నమోదు చేయాల్సిందే. దీంతో గ్రామీణ ప్రాంతాలలో నెట్వర్క్ సక్రమంగా అందక, అప్పటికప్పుడు యాప్‌లో అప్లోడ్ చేయలేక అంగన్వాడీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ యాప్‌లో భారం నుంచి తమకు విముక్తి కల్పించాలని, కార్యక్రమాల నమోదు ఆన్లైన్ కాకుండా ప్రత్యామ్నాయం చూడాలని వేడుకుంటున్నారు...

అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గతంలో భారీ సమ్మె సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం పలు హామీలను కురిపించింది. గత వైసిపి ప్రభుత్వం హామి ఇచ్చినా ఒక్క హామీని కూడా అమలు చేసిన పాపాన పోలేదు. అంతేకాకుండా ఎన్నికల ప్రచార సమయంలోనూ కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు పలు హామీలను ఇచ్చింది. అధికారం చేపట్టి ఏడాది కావస్తున్నా నేటికీ వారికి వార్త 3లో

'సూపర్ సిక్స్' నూరు శాతం అమలు చేస్తాం

- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి - గడివేముల

సూపర్ సిక్స్ పథకాలను నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో గడివేముల మండలంలోని దుర్వేసి గ్రామంలో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డితో కలిసి పాల్గొన్నారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దుర్వేసి గ్రామంలో సుంకులమ్మ గుడి కావాలని గ్రామ ప్రజలు కోరారని వారి కోరిక మేరకు త్వరలో అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించి గుడికి నిధులు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పాణ్యం నియోజకవర్గంలో కాల్వబుగ్గ దేవస్థానానికి రూ.నాలుగు కోట్లు మంజూరు చేశామని, ప్రస్తుతం పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో నందికొట్కూరు టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, పాణ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ గీత, మాజీ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి, దేశం సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

జాతీయ జెండా ఐక్యతకు నిదర్శనం : ఎఎస్పీ

ప్రజాశక్తి - నంద్యాల : శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో మంగళవారం నేషనల్ ఫ్లాగ్ డే కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, నంద్యాల జిల్లా ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా హాజరయ్యారు. యుగంధర్ బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశం ఐక్యతకు నిదర్శనము జాతీయ జెండాను పట్టుకోవడం గర్వంగా భావించాలన్నారు. యువత ఆకర్షణకు లోను కాకుండా తమ ఎదుగుదలకు ప్రయత్నం చేయాలని, క్రమశిక్షణతో ఉంటే పోలీసుల అవసరం ఉండదని అన్నారు.అలాగే దేశభక్తిని కలిగి ఉండాలని, దేశం పట్ల సమాజం పట్ల గౌరవం ఉండాలన్నారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జాతీయ జెండా గురించి నేషనల్ ఫ్లాగ్ డే ప్రాధాన్యతల గురించి తెలుసు కోవాలని, జాతీయ జెండాను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్త, కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, కళాశాల అధ్యాపకులు డాక్టర్ కుమార్, డాక్టర్ లలితా సరస్వతి, శ్రీకాంత్, సంపత్, మురళీధర్, లక్ష్మీ దుర్గ, కమల్ ఖాన్, ఇంతియాజ్, జాఫర్ పాల్గొన్నారు.

అచ్యుతానందన్ జీవితం ఆదర్శం

- ఘన నివాళులర్పించిన సిపిఎం నేతలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విఎస్.అచ్యుతానందన్‌కు సిపిఎం నాయకులు ఘన నివాళ్లు అర్పించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని టి.నరసింహయ్య భవన్‌లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విఎస్ అచ్యుతానందన్ చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, సీనియర్ నాయకులు తోట మద్దులు పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి దర్శనం లక్ష్మణ్, అధ్యక్షత వహించగా సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహ, కెఎండి గౌస్, వెంకట లింగం, మౌలాలి, నంద్యాల మండల కార్యదర్శి వి.బాల వెంకట్, పట్టణ కమిటీ సభ్యులు జైలన్ తదితరులు ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పదహారేళ్ళకే పాల్గొని, 18 ఏళ్లకే కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకుని కేరళ రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలను నిర్మించడమే కాకుండా ఉమ్మడి కమ్యూనిస్ట్ పార్టీలో చీలిక వస్తే అక్కడినుండి బయటకు వచ్చిన 34 మంది సభ్యులలో అచ్యుతానందన్ సిపిఎం పార్టీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారన్నారు. నాటి నుండి అనేక పోరాటాలు చేస్తూ సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులుగా, కేంద్ర కమిటీ సభ్యులుగా, కేరళ రాష్ట్ర కార్యదర్శిగా అచ్యుతానందన్ ఉన్నారని, ఆయన ప్రజా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రజలకు సేవ చేయడమే పనిగా పెట్టుకుని 44 ఏళ్లకే ఎమ్మెల్యేగా గెలిచి, లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ తరపున మూడుసార్లు కేరళ ప్రతిపక్ష నేతగా వ్యవహరించడమే కాకుండా 2006 నుండి 2011వ సంవత్సరంలో దేశంలోనే అతిపెద్ద వయస్కుడిగా 82వ ఏళ్లలో కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేయడం జరిగిందని కేరళ లో ఐటీని స్థాపించి ఎంతో మంది నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చి కేరళను అభివృద్ధి దిశగా నడిపించిన ఘనత వారికే దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో జెవివి జిల్లా కన్వీనర్ రామరాజు, ప్రజా సంఘాల నాయకులు సుబ్బారావు, వెంకట్రావు, సురేష్, శ్రీను, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

సాహితీ ప్రపంచంలో ధ్రువతార దాశరథి

ప్రజాశక్తి - నంద్యాల

సినీగేయ రచయిత, ప్రముఖ కవి కళాప్రపూర్ణ దాశరథి కృష్ణమాచార్యుల శతజయంతి ఉత్సవాలను మంగళవారం నంద్యాలలో ఘనంగా నిర్వహించారు. మాతృభాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సమితి అధ్యక్షులు డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు, గౌరవ సలహాదారులు డాక్టర్ రవీంద్రనాథ్ కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు సాహితీవేత్తలు పాల్గొన్నారు. వివిధ సాహితీ సంఘాల ప్రతినిధులు, కవులు దాశరథి చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. హయగ్రీవా చార్యులు మాట్లాడుతూ తెలుగు సాహిత్యం గర్వించే మహాకవి దాశరథి కృష్ణమాచార్యులని పేర్కొన్నారు. నిజాం పాలనలో తెలంగాణ జనజీవనంలోని అసమానతలను రైతాంగ పోరాటాన్ని సామాజిక సాంస్కృతిక ఆర్థిక అంశాలను చిత్రించిన కవిగా ఆయన పేరుగాంచారని తెలిపారు. రచయిత డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ కథ, నాటిక, కవితా ప్రక్రియలతో పాటు ప్రజల హృదయాల్లో నిలిచిపోయే మధురమైన సినీ గీతాలతో దాశరథి తెలుగువారి హదయాల్లో చిరంజీవిగా నిలిచారన్నారు. మాతృభాషా పరిరక్షణ సమితి కార్యదర్శి అన్నెం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ దాశరథి తన అగ్నిధార ద్వారా నాటి రాచరిక పాలనపై సూటిగా తన పద్యాల కాగడాలతో అక్షరాల నిప్పులు కురిపించారన్నారు. కవులు నీలకంఠమాచారి, కొప్పుల ప్రసాద్, మహమ్మద్ రఫీ దాశరథి జీవితం, సాహిత్యం పై కవితలు వినిపించారు. కార్యక్రమంలో రోటరీ విద్యాసంస్థల అధినేత డివి సుబ్బయ్య, తూము శివారెడ్డి, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పిస్తున్న దృశ్యం

వ్యవసాయాభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞానం

- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం అందిస్తోందని, రైతులు అందిపుచ్చుకొని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, టిడిపి ఇన్‌ఛార్జి రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కౌతాళంలో సబ్సిడీతో కూడిన డ్రోన్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రూ.10 లక్షల విలువ గల డ్రోన్ యంత్రం 80 శాతం సబ్సిడీతో రైతు గ్రూపులకు అందించినట్లు తెలిపారు. కుంటనహాళ్ గ్రామానికి చెందిన శ్రీఆంజనేయ స్వామి రైతు గ్రూపు కన్వీనర్ కరిబసప్ప గౌడ్, కో కన్వీనర్ నవీన్ గౌడ్‌కు మంజూరయినట్లు చెప్పారు. ఈ డ్రోన్ యంత్రం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ పొలాలకు ఉపయోగించవచ్చుని, సమయం, వ్యయం ఆదా అవుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో పరికరాలను అందిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తహాశీల్దార్ రజనీకాంత్ రెడ్డి, ఎఒ శేషాద్రి, నాయకులు టిప్పు సుల్తాన్, వెంకటపతి రాజు, మారెప్ప, సతీష్ నాయుడు, పట్టాభి, రామలింగ పాల్గొన్నారు.

డ్రోన్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం

బ్రిడ్జికి మరమ్మతులు

ప్రజాశక్తి - చిప్పగిరి

కూలడానికి సిద్ధంగా ఉన్న బ్రిడ్జికి ఆగమేఘాలపై అధికారులు మరమ్మతులు చేపట్టారు. 'ప్రజాశక్తి పత్రికలో శిథిలావస్థలో బ్రిడ్జి' కథనం వచ్చిన నేపథ్యంలో ప్రజాప్రతినిధు లు మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు, ఎంపిటిసి ఎల్లంకి రజిని, మండల ప్రత్యేకాధికారి వెంకట రంగనాథ్ బాబు, ఎంపిడిఒ అల్లాబకాష్‌లు జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం చేరవేశారు. ఈ నేపథ్యంలో వెంటనే జడ్‌పి నిధులతో బ్రిడ్జి గోడలను రెండు రోజుల్లోపు నిర్మాణం పూర్తి చేశారు. వెంటనే స్పందించి బ్రిడ్జి గోడలకు మరమ్మతులు చేయించడంతో ఆ రోడ్డు వెంట వెళ్లే నాలుగు గ్రామాల ప్రజలు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

- ఎంపిడిఒ గీతావాణి, తహాశీల్దార్ రామేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని నగరూరు గ్రామంలో ఇటీవలే తల్లిదండ్రులు కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలను ఆదుకుంటామని ఎంపిడిఒ గీతావాణి, తహాశీల్దార్ రామేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం వారు నగరూరు గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారం రోజుల వ్యవధిలోనే భర్త మహదేవప్ప, భార్య రంగమ్మ మృతి చెందడం బాధాకరమని తెలిపారు. అనాథలైన పిల్లలకు తక్షణ అవసరాల నిమిత్తం రూ.5 వేల నగదు, క్వింటా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. మహాదేవప్ప దంపతులకు ముగ్గురు కుమార్తెలు. పెద్ద కుమార్తె మౌనికకు వివాహమైంది. రెండో కుమార్తె శ్యామల డిగ్రీ పూర్తి చేశారు. ఆమెకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించేందుకు కృషి చేస్తామని అధికారులు తెలిపారు. ఆమెకు వైకల్యం ఉండడంతో పింఛను ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. మూడో కుమార్తె భూమిక పదో తరగతి పూర్తి కావడంతో కళాశాలలో చేర్పిస్తామని చెప్పారు. రీసర్వే డిప్యూటీ తహాశీల్దార్ భీమేష్, విఆర్ఒ గోవింద్ రాజులు, హరి కృష్ణ నాయక్, పంచాయతీ కార్యదర్శి నబీ సాబ్, మాజీ ఎంపిటిసిలు మురళీ మోహన్, ఎల్లప్పలు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఎంపిడిఒ, తహాశీల్దార్

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - హోళగుంద

ఎల్లార్తి కన్నడ ఉన్నత పాఠశాలకు ఉద్యోగోన్నతిపై వచ్చిన ఎం.మధుసూదన్ రావు, బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు శివశంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు జిలాని, హరికృష్ణ, శ్రీవాణి, మూసను మంగళవారం ఘనంగా సన్మానించారు. సీనియర్ టీచర్ వెంకటేష్, పిఎస్ హెచ్‌ఎం ధనుంజయ, సుజాత, రవీంద్రనాథ్, రమేష్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సిబ్బంది

'తొలి అడుగు' సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని రెండో వార్డు బావాజీపేటలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో గుర్తించిన సమస్యను పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 14న మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జి మీనాక్షి నాయుడు సారథ్యంలో మాజీ కౌన్సిలర్ వార్డు ఇన్‌ఛార్జి తిమ్మప్ప ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. విద్యుత్ సమస్య ఉందని, రెండు స్తంభాలు ఏర్పాటు చేయాలని స్థానిక మహిళలు కోరారు. స్పందించిన మీనాక్షి నాయుడు స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ ఇంజినీర్ ఉల్లిగప్పకు ఫోన్‌లో ఆదేశించారు. మాజీ కౌన్సిలర్ తిమ్మప్ప ఆధ్వర్యంలో మంగళవారం స్తంభాలు ఏర్పాటు చేసి తీగలు లాగి లైట్లు ఏర్పాటు చేయడంతో కాంతులు వెదజల్లాయి. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన విద్యుత్, సచివాలయ ఉద్యోగులకు తిమ్మప్ప కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ఎల్లమ్మ మాసోత్సవాలు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని శివారు కొండగుహల్లో వెలసిన ఎల్లమ్మ మాత మాసోత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రావణమాసం ముందు ఆషాడ మాసం నెల రోజుల పాటు ప్రతి మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. చివరి మంగళవారం కావడంతో పిల్లాపాపలతో ఇంటి నుంచి తినుబండారాలు తీసుకొచ్చి.. అక్కడ ఆరగిస్తూ గడుపుతారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. అమ్మవారిని దర్శించుకునేందుకు కర్ణాటక, మహారాష్ట్ర సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు తాగునీరు, నీడ వసతి కల్పించకుండా నిర్వాహకులు నిర్లక్ష్యం చేశారని భక్తులు వాపోయారు. ప్రతేడాది కానుకల పేరుతో లక్షలాది రూపాయలు అమ్మవారికి భక్తులు సమర్పిస్తున్నారని, ఆ మొత్తం ఎక్కడికి వెళ్తుందో తెలియదని పేర్కొంటున్నారు. నిర్వాహకులు కనీసం ఆదాయం, ఖర్చులు వివరాలు కూడా బహిర్గతం చేయకుండా దాచడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. నెలరోజుల పాటు ఆలయ పరిసరాల్లో పార్కింగ్, దుకాణాల ఏర్పాటుకు బాడుగలు వసూలు చేస్తున్నారని చెబుతున్నారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ఎల్లమ్మ మాత ఆలయంలో ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఎమ్మెల్యే పార్థసారథి, డీఎస్పీ హేమలత, సిఐలు శ్రీరామ్, రామలింగయ్య, రాజశేఖర్ రెడ్డి, గంట సుబ్బారావు దర్శించుకున్నారు. వారికి ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్, మోహన్ ప్రసాద్ ఘనస్వాగతం పలికి దర్శనం చేయించారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

- ఆర్‌డిఒ భరత్ నాయక్

ప్రజాశక్తి - దేవనకొండ

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాకుండా అధిక ధరలకు ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని పత్తికొండ ఆర్‌డిఒ భరత్ నాయక్ హెచ్చరించారు. మంగళవారం దేవనకొండ క్రాస్ రోడ్డులోని రవికిరణ్ ట్రేడర్స్ ఎరువులు, పెస్టిసైడ్స్ దుకాణాన్ని తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు, ఎరువుల స్టాక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫర్టిలైజర్ దుకాణ డీలర్లు విక్రయించిన ఎరువుల బిల్లును ప్రతి రైతుకూ ఇవ్వాలన్నారు. తహాశీల్దార్ రామాంజనేయులు, ఆర్ఐ విజయ్ భాస్కర్, విఆర్ఒ కౌలుట్ల, ఎఇఒలు రంగన్న, మల్లికార్జున, అబ్దుల్ సలాం పాల్గొన్నారు.

అంగన్వాడీలకు యాప్ కష్టాలు

మొదటి పేజీ తరువాయి...

సమస్యలు పరిష్కారం కాకపోవడంతో పాటు యాప్‌ల భారం పెరిగింది. ఇప్పటికీ వారు క్షేత్రస్థాయిలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సెంటరు చిన్నారులు ఆలస్యంగా వస్తే వారికి అన్నం కూడా పెట్టలేకపోతున్నామని వాపోతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 16 ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. వాటి పరిధిలో 3,486 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిలో 3,326 మంది అంగన్వాడీ కార్యకర్తలు, 3,170 మంది ఆయాలు పని చేస్తున్నారు. గర్భవతులకు, బాలింతలకు, చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల నుంచి పకడ్బందీగా ప్రభుత్వం మెనూ అందించే ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలి యాప్‌లలో అప్లోడ్ చేయాలి. కొంతమందికి మొబైల్ యాప్లో అప్లోడ్ కాక అవస్థలు పడుతున్నారు. ఈ యాప్‌ల నిర్వహణలో సక్రమంగా లేని, వివరాలు అప్‌లోడ్ కాని టీచర్లపై ఒత్తిడి చేస్తున్నట్లు అంగన్వాడీలు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం కొత్తగా బాల సంజీవని కొత్త యాప్‌ను తీసుకొచ్చింది. ఈ యాప్‌లో 7 నెలల నుంచి మూడేళ్లలోపు చిన్నారుల తల్లుల ఫొటోలను అప్‌లోడ్ చేయాల్సి ఉంది. ఆ వివరాలు అప్‌లోడ్ అయితేనే పిల్లలకు ఇవ్వాల్సిన బాలామృతం, గుడ్లు, పాలు ఇవ్వాలి. గతంలో మాన్యువల్‌గా సంతకాలు చేయించుకుని వాటిని అందించే వారు. కొత్తగా తెచ్చిన ఈ యాప్‌తో అంగన్వాడీలపై మరింత భారం పడింది. గర్భిణులు, బాలింతలకు అందించే ఆహారం కూడా వారి ఫొటోలను అప్‌లోడ్ చేసి ఇవ్వాల్సి ఉంది. తరచూ సాంకేతిక లోపంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అంగన్వాడీలు చెబుతున్నారు.

సమయం అంతా వాటికే : పని దినాలలో ప్రతి ఒక్క అంగన్వాడీ కార్యకర్త ఉదయం 9 గంటలకు ఒకసారి మరల సాయం సాయంత్రం 4 గంటలకు ముఖంతో ఫోటో తీసి అప్లోడ్ చేయాలి. తదుపరి ప్రతి ఒక్క పిల్లల హాజరు ఫోటో తీసి అప్లోడ్ చేయాలి. ఈ విధంగా హాజరు చేసుకుంటూ ఉంటే యాప్లో అప్లోడ్ చేయడానికే సమయం సరిపోతుంది. ఇక పిల్లలకు పౌష్టికాహారం ఎప్పుడు అందించాలని ప్రశ్నిస్తున్నారు. అప్లోడ్ చేసిన తరువాత ఎవరైనా పిల్లలు లేటుగా వస్తే ఆహారాన్ని అందించే పరిస్థితి లేకుండా పోతుందని ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా ఉందంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

సమయం సరిపోవడం లేదు

ప్రస్తుతం ప్రభుత్వ ఇచ్చిన ట్యాబ్‌లో పోషణ ట్రాక్, బాల సంజీవిని లాంటి యాప్‌లు ప్రస్తుతం చేస్తున్నాం. ఇందులో బరువులు ,ఆధార్, ఫోటో, పోషకాహారంలను ఎప్పటికప్పుడు చేస్తూ మొబైల్‌లో ఓటిపి తీసుకొని నమోదు చేయాల్సి ఉంటుంది. పోషణ పక్వాడ ప్రోగ్రాం, బేటి పడావో బేటి బచావో ఫోటోలు అప్లోడ్ చేయడం లాంటివి చేయాలి. ఈ నెల ఎనిమిదో తేదీ నుండి 22వ తేదీ వరకు చేయాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు ఉన్నాయి. ఒక్కోసారి నెట్ పనిచేయదు. పల్లెల్లో జనాలు ఇవి చేయటానికి రమ్మంటే రారు. ఇవన్నీ నమోదు చేయడానికి ఒక గంట సేపు టైం పడుతుంది. మాకు ఇంటి దగ్గర పనులు ఉన్నాయి ఇంతసేపు ఉండాలంటే మాతో కాదు అని ప్రజలు వెళ్ళిపోతూ ఉంటారు. ఫోటోలు కూడా అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. సమయం తగ్గించి ఒకే యాప్ లో అన్ని నమోదయ్యే విధంగా చేసి పని భారం తగ్గించాలి. వీటితోపాటు సెక్టార్ మీటింగ్‌లు కూడా ఉంటాయి. జీతం తక్కువ పని ఎక్కువ అనే విధంగా ఉంది. అన్ని త్వరగా నమోదు చేయాలని అధికారుల ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. దీనితో మానసిక క్షోభకు గురవుతున్నాం. **- రేణుకమ్మ, అంగన్వాడీ టీచర్.**

యాప్‌లతో ఇబ్బందులు

బాల సంజీవిని యాప్‌తో ఇబ్బంది పడుతున్నాం. రోజుకు రెండుసార్లు ఎఫ్ఆర్ఎస్ చేయాలంటే కష్టంగా ఉంది. ఈ యాప్‌లో అంగన్వాడి సెంటర్ పరిధిలో ఉన్న ప్రతి ఏడు నెలల నుండి 36 నెలల పిల్లలతో పాటు, గర్భవతులను, గర్భిణీలను ఎఫ్ఆర్ఎస్ చేయాల్సి ఉంటుంది. వీరందరిని ఎఫ్ఆర్ఎస్ తీయాలంటే సమయం అంతా వృధా అవుతుంది. అంతేకాకుండా చాలా మందికి నాట్ మ్యాచ్‌డ్ అని వస్తోంది. లబ్ధిదారులు విసుక్కుంటున్నారు. బియ్యం, కందిపప్పును కూడా యాప్ లో పొందుపరచాల్సి ఉంటుంది. ఇబ్బందికరంగా ఉంది. **- నాగరాణి, అంగన్వాడీ టీచర్, నంద్యాల.**

కమిషనర్ హామీతో సమ్మె విరమణ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

కమిషనర్ గంగిరెడ్డి ఇచ్చిన హామీతో మంగళవారం మున్సిపల్ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు సమ్మె విరమించారు. కార్మికులు పట్టణంలో సమ్మె చేపట్టారు. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.ఇస్మాయిల్, జై నాగ రాజు, బి.కేశన్న, సిఐటియు మండల కార్యదర్శి బి.రాముడు మాట్లాడుతూ... ఏళ్ల తరబడి ఆందోళన చేస్తున్నా మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని తెలిపారు. గ్రాట్యుటీ, పింఛను సౌకర్యం, వారసత్వ హక్కు, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సమ్మె చేపట్టినట్లు చెప్పారు. మున్సిపల్ కమిషనర్ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తారని సంఘ నాయకులకు హామీ ఇచ్చారు. అనంతరం కమిషనర్ గంగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. నాయకులు గోరు బాష, ఈరన్న, శీను, మునీంద్ర, ఖాజా పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఊపిరాడక విద్యార్థులకు అస్వస్థత

ప్రజాశక్తి -దేవనకొండ

పత్తికొండ డిపోకు చెందిన ఓ ఆర్‌టిసి బస్సులో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉండడంతో ఊపిరాడక నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దేవనకొండలో వివిధ ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మంగళవారం దేవనకొండ నుంచి గద్దెరాళ్ల, పల్లెదొడ్డి, ఓబులాపురం, జిల్లేడుబుడకల, మాదాపురం గ్రామాలకు సుమారు బయల్దేరారు. ప్రయాణికులతో పాటు విద్యార్థుల సంఖ్య అధికం కావడంతో ఉపిరాడక నలుగురు విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. గమనించిన బస్సు కండక్టర్, ప్రయాణికులు స్పందించి బస్సు ఆపి అస్వస్థతకు గురైన విద్యార్థులకు నీళ్లు చల్లి ప్రథమ చికిత్స అందించారు. కేవలం ఒక్క బస్సు మాత్రమే నడుపుతుండడంతో విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఘనంగా కుంభోత్సవం

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలోని పెద్దహ్యాట గ్రామంలో శ్రీకొల్లాపూరమ్మ అమ్మవారు, శ్రీబంగారమ్మ అమ్మవారి కుంభోత్సవం నిర్వహించారు. మంగళవారం అమ్మవార్లకు గంగిపూజ నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల అక్కడి నుంచి కుంభాలను ఆలయాలకు ఊరేగింపు తీసుకొచ్చారు. అనంతరం అమ్మవార్లకు అభిషేకాలు, మహా మంగళ హారతి, నైవేద్య సమర్పణ చేశారు. గ్రామంలో భక్తులు పిండివంటలు నైవేద్యంగా సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రార్థించారు.

మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం

మొదటి పేజీ తరువాయి...

వచ్చే కాల్స్, లింకులకు స్పందించరాదన్నారు. కమిషన్ సభ్యురాలు బేగం, ఐసిడిఎస్ పిడి లీలావతి, సిడిపివోలు పాల్గొన్నారు.

కల్లూరు మండలం దూపాడులోని ఆశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళల సంక్షేమం, భద్రత, హక్కులపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ మహిళల హక్కులను కాపాడటానికి, మహిళల రక్షణ, సంక్షేమానికి, మహిళలపై హింసను నివారించడానికి మహిళా కమిషన్ పని చేస్తుందన్నారు. యువతులు ఎక్కువగా మోసపూరిత మాటలు, సోషల్ మీడియాకు ప్రభావితులై సమస్యలు ఎదుర్కొంటున్నారని

కర్నూలు సదస్సులో మాట్లాడుతున్న రాయపాటి శైలజ

అటువంటి వాటిలో కొన్ని నిజ జీవితంలో కొందరికి జరిగిన సంఘటనలు ఇక్కడ ఎందుకు చెప్పడం జరిగిందంటే అటువంటి బారిన మీరు ఎవ్వరు పడకూడదనే ఉద్దేశ్యంతో అవగాహన కల్పించడం కోసం అన్నారు. యువతులు మోసపూరిత మాటలకి, సోషల్ మీడియాకు ప్రభావితులు కాకుండా బాగా చదువుకొని జీవితంలో స్థిర పడాలన్నారు. ఎవరైనా వెంటబడి సతాయిస్తున్నట్లయితే భయపడకుండా హెల్ప్ లైన్ నంబర్ లకు ధైర్యంగా ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు... మీకు ఏమైనా సమస్య వస్తే ఏ హెల్ప్ లైన్ నంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలి, వన్ స్టాప్ సెంటర్ ఏ విధంగా ఉపయోగపడుతుంది, సైబర్ క్రైమ్, పోష్ యాక్ట్, అనే అంశాల పై మీకు అవగాహన కల్పించేందుకు ఈరోజు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ హెల్ప్ లైన్ నంబర్‌ల గురించి ఇక్కడ అవగాహన సదస్సుకి హాజరు కాని విద్యార్థులకు కూడా తెలియచేయాలని విద్యార్థులకు సూచించారు. డిఆర్‌ఓ సి.వెంకట నారాయణమ్మ , ఐసిడిఎస్ పిడి నిర్మల, లోకల్ కంప్లైంట్ కమిటీ ఛైర్పర్సన్ మాధవి శ్యామల, కార్పొరేటర్ పద్మలత, ఎస్సీ, ఎస్టీ కమిటీ మెంబర్ మాలతి, మహిళ పోలీస్ స్టేషన్ సీఐ విజయ లక్ష్మి, రాయలసీమ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సునీత, శాంతి ఎడ్యుకేషనల్ సొసైటీ నాగరాజు మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కర్నూలు జిజిహెచ్‌లో వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శించారు. డిసిపిఓ శారద పాల్గొన్నారు.

IN THE COURT OF CIVIL JUDGE
(Junior Division) ALUR
I.A/219/2021 in O.S/91/2021

Between:
M. KUMARI. ...Petitioner/Plaintiff.
And
B. RAGHAVENDRA. ...Respondent/Defendant

NOTICE U/order 38 Rule 5 cpc

TO
B. Raghavendra
S/O. B. Balaramudu
Hindu, aged about 40 yrs, Resident of
Atikelagundu village & Post, Pattikonda
Mandalam, Kurnool Dist.,

Whereas the Petitioner/Plaintiff has instituted a Suit against you for recovery of the Suit Claim amount and Attachment of Petition Schedule Property in the above I.A. You are hereby Notice appear in the Court in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to th Petition/suit or who shall be accompanied by some other persons able to answer all such questions on the 29th July, 2025 **at 10.30 AM** in th forenoon answer the claim and you are directed to produce on that day all th documents upon which you intend to rely in support of defiance.

Take Notice that, in default of your appearance on the day before mentioned The Petition will be heard and determined in your absence.

//By Order of the Court//
P. Rajendra Prasad
Advocate for Plaintiff
ADONI-518 301
Cell No. 9440596447

మహారాజా శ్రీ డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No.580/2024

కె.బాలెంద్ర ప్రసాద్ తండ్రి కె.సుబ్రహ్మణ్యం,
ఇంటి నెంబర్ 8-31-1, కొత్తపేట, డోన్. ...వాది

వర్సెస్

1) బి.సాంబ శివయ్య తండ్రి లక్ష్మన్న,
సీనియర్ కమర్షియల్ క్లర్క్, కదిరి రైల్వే స్టేషన్,
కదిరి టౌన్, అనంతపురం జిల్లా.
2) శైలజ భర్త సాంబ శివయ్య,
గవర్నమెంట్ టీచర్, ఎంపీపీ స్కూల్,
R/o డోన్ టౌన్ & మండలం. ...ప్రతివాదులు

దావా సమన్లు

పై నెంబరు దావాలోని వాదిపై ప్రతి వాదులు అయిన నీవు ఇవ్వవలసిన ప్రాంసరి బాకి రాబట్టుటకు గాను దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా 18/09/2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు గాని మీ తరపున వకీలు గారు గాని హాజరై పైకోర్టు నందు ఆక్షేపణలు తెలియజేసుకున వచ్చును. లేనిచో సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

వాయిదా తేది: 18/09/2025

జి.శేషశయన రావు,
యం. శ్రీరాములు,
వాదిపురం న్యాయవాదులు,
డోన్, నంద్యాల జిల్లా.
సెల్ నెంబర్ 9440336016

IN THE COURT OF CIVIL JUDGE
(Junior Division) ALUR
O.S/91/2021

Between:
M. KUMARI. ...Plaintiff.
And
B. RAGHAVENDRA. ...Defendant
TO
B. Raghavendra S/O. B. Balaramudu
Hindu, aged about 40 yrs, Resident of
Atikelagundu village & Post, Pattikonda
Mandalam, Kurnool Dist.,

Whereas the Plaintiff has instituted a Suit against you for recovery of the Suit Claim amount. You are hereby summoned to appear in the Court in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other persons able to answer all such questions on the 29th July, 2025 **at 10-30 AM** in the forenoo answer the claim and you are directed to produce on that day all th documents upon which you intend to rely in support of defiance.

Take Summons that, in default of your appearance on the day befor mentioned the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
P. Rajendra Prasad,
Advocate for Plaintiff
ADONI-518 301
Cell No. 9440596447

మహారాజశ్రీ ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 1254/2022 IN O.S.No. 274/2022

షేక్.సలీమ,
W/o. షేక్ షకీర్ హుశేని,
D/o. ఇస్మాయిల్, ముస్లిం,
వయస్సు 34 సం, హౌస్ వైఫ్,
R/o.H.No.12-85,
బాసిరెడ్డి బావి స్ట్రీట్,
కోవేలకుంట్ల గ్రామం & మండలం,
నంద్యాల జిల్లా. ...పిటిషనర్ /వాది

V/S

ముల్లా మహబూబ్ షరీఫ్,
S/o. లేట్. ఇస్మాయిల్, ముస్లిం,
వయస్సు 35 సం,
R/o.H.No.8-7-34,
ఆదర్శ అభ్యుదయ కాలనీ,
నియర్ ఆర్టీసీ బస్టాండ్,
ఆళ్లగడ్డ టౌన్, ఆళ్లగడ్డ మండలం,
నంద్యాల జిల్లా. ...రెస్పాండెంట్/ప్రతివాది

రెస్పాండెంట్ కు ఆర్డర్ 39 రూల్ 1 నోటీసు

పిటిషనర్, రెస్పాండెంట్ అయిన మీ పై భాగ పరిష్కారం కోరి దావా దాఖలు చేసి ఇంజక్షన్ కోరినందు వలన సదరు పిటిషన్ లో నీ యొక్క హాజరు నిమిత్తం 11-08-2025 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీకు పరోక్షముగా పిటిషన్ తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 11-08-2025

R. **ప్రేమనాథ బాబు,**
E. **మల్లికార్జున రెడ్డి,**
వాది తరపు న్యాయవాదులు,
ఆళ్లగడ్డ.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 274/2022

షేక్.సలీమ,
W/o.షేక్ షకీర్ హుశేని,
D/o. ఇస్మాయిల్, ముస్లిం,
వయస్సు 34 సం, హౌస్ వైఫ్,
R/o.H.No.12-85,
బాసిరెడ్డి బావి స్ట్రీట్, కోవేలకుంట్ల గ్రామం &
మండలం, నంద్యాల జిల్లా. ...వాది

V/S

ముల్లా మహబూబ్ షరీఫ్,
S/o. లేట్. ఇస్మాయిల్, ముస్లిం,
వయస్సు 35 సం,
R/o.H.No.8-7-34,
ఆదర్శ అభ్యుదయ కాలనీ,
నియర్ ఆర్టీసీ బస్టాండ్,
ఆళ్లగడ్డ టౌన్, ఆళ్లగడ్డ మండలం,
నంద్యాల జిల్లా. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

వాది, ప్రతివాది అయిన మీ పై భాగ పరిష్కారం కోరి దావా దాఖలు చేసి ఉన్నందున సదరు దావాలో నీ యొక్క హాజరు నిమిత్తం 11-08-2025 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీకు పరోక్షముగా దావా తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 11-08-2025

R. **ప్రేమనాథ బాబు,**
E. **మల్లికార్జున రెడ్డి,**
వాది తరపు న్యాయవాదులు,
ఆళ్లగడ్డ.

ఎరువులకు కటకట..!

- రైతులను కలవరపెడుతున్న కొరత - సీజన్ వచ్చినా జిల్లాకు ఆశించిన స్థాయిలో చేరని నిల్వలు

మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని ముట్టడించిన రైతులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఖరీఫ్ సీజన్ ఆరంభంలోనే ఎరువు కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రానికి ఎరువులు వస్తున్నాయని తెలియడం ఆలస్యం.. వ్యవసాయ పనులు మాను కొని గంటల తరబడి క్యూలైన్‌లో వేచి ఉంటున్నారు.. ఎరువుల కొరత నెలకొందనే సమాచారం రైతులను కలవర పెడుతోంది. ఖరీఫ్ సాగు సీజన్ ముంచుకొచ్చినా ఆశించిన స్థాయిలో నిల్వలు చేరలేదు. విత్తు మొలకెత్తాక డిఎపి, కాంప్లెక్స్, సింగిల్ సూపర్ పాస్పేట్ వంటి ఎరువులు వినియోగిస్తారు. ఇక పైరు ఎదుగుదలలో నత్రజని (యూరియా) ఎరువులను వాడతారు. సరిపడ ఎరువులు లేవనే సమాచారంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

మండలంలోని పెద్దతుంబలం, కుప్పగల్, గణేకల్, పెద్దహరిహణం, పాండవగల్, జాలమంచి, మండిగిరి రైతులు గాదలింగ, షేకన్న, చాంద్‌బాష, సిద్ధప్ప, చిన్న రెడ్డి, తిమ్మప్ప, వెంకోబాలు సిపిఎం మండల కార్యదర్శి లింగన్న ఆధ్వర్యంలో మంగళవారం యూరియా కోసం మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి లింగన్న మాట్లాడుతూ... రైతులకు, కౌలు రైతులకు యూరియా దొరకడం లేదని, రాజకీయ పలుకుబడి కలిగిన వారికే యూరియా ఇస్తున్నారని తెలిపారు. సామాన్య రైతులకు, కౌలు రైతులకు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖాధికారులు కలుగజేసుకొని రైతులకు యూరియా అందేలా చూడాలని కోరారు.

ప్రభుత్వం రైతులపై చిన్న చూపు

- లింగన్న, సిపిఎం మండల కార్యదర్శి, ఆదోని

ఎరువుల విషయంలో రైతుల ఇబ్బందులు రాష్ట్ర ప్రభుత్వానికి పట్టడం లేదు. కూటమి ప్రభుత్వం రైతులపై చిన్న చూపు చూస్తోంది. సరైన సమయంలో రైతులకు ఎరువులు అందించకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతాం.

యూరియా అందించడంలో అధికారులు విఫలం

- రైతు హనుమంతమ్మ, కుప్పగల్

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై, పొలాల్లో పంట వేసిన సమయంలో యూరియా వేస్తే పంట ఈ వేపుగా పెరుగుతుంది. యూరియా కొరత వల్ల ఇప్పటికి ఒక్కసారి కూడా యూరియా వేయలేదు. రైతులకు యూరియా అందించడంలో అధికారులు విఫలం చెందారు.

సకాలంలో ఎరువులందిస్తాం

- ఎడిఎ బాలవర్ధి రాజు, ఆదోని

రైతులకు సకాలంలో ఎరువులు అందిస్తాం. ఇప్పటికి మండలంలో 989 టన్నుల యూరియా అందించాం. యూరియా కోసం రైతులు ఇబ్బంది పడితే ప్రయివేట్ దుకాణాల్లోనూ టోకెన్లు రాసి మరీ యూరియా అందించాం. రెండు, మూడు రోజుల్లో ప్రతి రైతు సేవా కేంద్రంలోనూ యూరియా అందుబాటులో ఉంచుతాం.

యూరియాను అందించండి మహాప్రభో..!

- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ వద్ద రైతుల గగ్గోలు

సబ్ కలెక్టర్‌తో మాట్లాడుతున్న రైతులు

ప్రజాశక్తి - కౌతాళం

యూరియా కోసం వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నా.. వారం రోజుల నుంచి రైతు సేవా కేంద్రానికి వస్తున్నా ఒక బస్తా ఎరువు కూడా అందడం లేదు..! పెద్ద రైతులకు 30 నుంచి 50 బస్తాల వరకు అధికారులు పంపిణీ చేస్తున్నారు. చిన్న, సన్నకార రైతులకు ఒక బస్తా కూడా ఇవ్వడం లేదని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ముందు రైతులు గగ్గోలు పెట్టారు. మండలంలో వివిధ సమావేశాల్లో పాల్గొని, కౌతాళం రైతు సేవా కేంద్రం వద్ద యూరియా పంపిణీ ఎలా జరుగుతుందో తెలుసుకోవడానికి మంగళవారం సబ్ కలెక్టర్ మౌర భరద్వాజ్ వచ్చారు. యూరియా కోసం బాపురం, వీరాలదిన్నె, సులేకేరి, కౌతాళం రైతులు రైతు సేవా కేంద్రానికి తరలివచ్చారు. రైతు సమస్యలను సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అడిగి తెలుసుకున్నారు.

భూస్వాములకే యూరియా..?

మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న భూస్వాములకే (పెద్ద రైతులకు) మాత్రమే యూరియా అందుతోందని, వారికే వ్యవసాయ అధికారులు యూరియాను అందిస్తున్నారని, చిన్న, సన్నకారు రైతులకు టోకెన్లు ఇచ్చి కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఫర్టిలైజర్ షాపుల్లో లింకులు

ప్రయివేట్ ఫర్టిలైజర్ షాపుల్లో యూరియా కావాలంటే, ఇతర సరుకులు కొంటేనే (రూ.2 వేల విలువ గల వస్తువులు) ఇస్తామని కరాఖండిగా చెబుతున్నారని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

పది రోజుల నుంచి తిరుగుతున్నా..!

యూరియా కోసం 10 రోజుల నుంచి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఒక బస్తా కూడా అందలేదని రైతులు వాపోయారు. పొలం పనులు మానుకుని యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నట్లు రైతు పింజరి బందే సాబ్ ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారులపై ఆగ్రహం

రైతులకు కావాల్సిన ఇండెంట్ ముందుగా ఎందుకు పెట్టలేదని వ్యవసాయ అధికారులపై సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఎంత అవసరమో ఇండెంట్ పెట్టాలని ఆదేశించారు. పెద్ద రైతు 8, 10 పొలం పట్టా పాసు పుస్తకాలు తీసుకొచ్చినా ఒక పుస్తకానికే ఎరువులు అందించాలని తెలిపారు. రైతులకు రెండు, మూడు రోజుల్లో వారి, వారి గ్రామాల్లోనే యూరియాను అందిస్తామని హామీ ఇచ్చారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

- ప్రమాణ స్వీకార సభలో ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

రైతు సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయ సహకార సంఘాల్లోని ఛైర్మన్లతో పాటు త్రిసభ్య కమిటీ సభ్యులు పని చేయాలని ఎమ్మెల్యే, పిఎసి సభ్యులు డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. మంగళవారం గోనెగండ్లలోని సొసైటీ ఆవరణలో గోనెగండ్ల వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై గోనెగండ్ల సొసైటీ ఛైర్మన్‌గా టిడిపి సీనియర్ నాయకులు ఎన్‌వి.రామాంజనేయులు, డైరెక్టర్లుగా కడపల రమేష్, కురువ వెంకటేశ్వర్లుతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ... టిడిపి బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు. సొసైటీ ఛైర్మన్‌గా వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన రామాంజనేయులును, ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కురువ సామాజిక వర్గానికి చెందిన మల్లయ్యను, టిడిపి గోనెగండ్ల టౌన్ ప్రెసిడెంట్‌గా ముస్లిం, మైనార్టీ వర్గానికి చెందిన మొహల్లా రహమతుల్లాను నియమించడం అందుకు నిదర్శమని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో సొసైటీల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభం

గోనెగండ్ల రజక వీధిలో రూ.43 లక్షలతో పూర్తి చేసిన సిసి రోడ్డు, డ్రెయినేజీ పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి ఎమ్మెల్యే ప్రారంభించారు. టిడిపి కన్వీనర్ తిరుపతయ్య నాయుడు, నాయకులు బేతాళబడేసా, తిమ్మారెడ్డి, సర్పంచి హైమావతి, పూజారి చంద్ర, కాంట్రాక్టర్ షేక్షావలీ, రంగస్వామి నాయుడు, శ్రీధర్ నాయుడు, మదీనా, గౌవుండా రహమతుల్లా, పుట్ట పాశం వెంకటేష్ ఆచారి, కోడుమూరు బ్యాంకు మేనేజర్ అయ్యస్వామి, సూపర్‌వైజర్ విక్రమ సింహారెడ్డి, గోనెగండ్ల సిఐఒ జి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే బీవీ

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- సెట్కూర్ సిఇఒ డాక్టర్ వేణుగోపాల్

ప్రజాశక్తి- దేవనకొండ

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సెట్కూర్ సిఇఒ వేణుగోపాల్ తెలిపారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'మత్తు పదార్థాల వ్యసనం-పర్యవసానాలు' అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తోటి వారి ప్రోద్బలంతో కానీ, మానసిక ఒత్తిళ్ల ప్రభావం వల్ల కానీ యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని తెలిపారు. దుర్మార్గులు స్వార్థంతో చాటుమాటు దారులు దాటుకుని పాఠశాలలు, కళాశాలలకు మత్తు పదార్థాలను చేరవేస్తున్నారని చెప్పారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్‌పై వివరించారు. సిఐ విశ్వనాథ్ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాలు మనిషిని మానసికంగా, శారీరకంగా పూర్తిగా లోబర్చుకొని, మనిషి ప్రవర్తనను, నడవడికను మార్చి భవిష్యత్తును అంధకారం చేస్తాయని తెలిపారు. పరిసరాల్లో మత్తు పదార్థాలు అమ్మితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థినులకు దిశ యాప్ గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ శర్మ మాట్లాడుతూ... విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని, వారి ప్రవర్తనను గమనిస్తూ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సెట్కూర్ పర్యవేక్షకులు శ్యాం బాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వేణుగోపాల్

చంద్రన్న పాలనలో రామరాజ్యం

- టిడిపి ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

రాష్ట్రంలో చంద్రన్న పాలనలో రామరాజ్యం వచ్చిందని టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు సురేష్ నాయుడు, తుంగభద్ర ప్రాజెక్టు ఛైర్మన్ టిప్పు సుల్తాన్, కౌతాళం సహకార సంఘం అధ్యక్షులు వెంకటపతి రాజు పేర్కొన్నారు. మంగళవారం మండంలోని సులేకేరి గ్రామంలో టిడిపి గ్రామ కన్వీనర్ కురువ చిన్న ఈరన్న ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి గ్రామాన్నీ అభివృద్ధి వైపు నడిపిస్తామన్నారు. ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, హాల్వి రోడ్డు వైపు ఉన్న కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, రోడ్లు వేయాలని, ప్రభుత్వ గృహాలు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు. దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. సతీష్ నాయుడు, చౌదరి బసవరాజు, రామలింగ, మారెప్ప, గోవిందు, హనుమంతు బుడదొడ్డి పాల్గొన్నారు. **ఆదోని**లోని మేదరిగేరిలో ఆ వార్డు నాయకులు మురళీ, వెంకటేష్, రవి ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో రూపొందించిన కరపత్రాలను ఇంటింటికీ తిరిగి అందించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు సూరం భాస్కర్ రెడ్డి, సౌదీరావుఫ్, మాజీ కౌన్సిలర్ రామచంద్ర, ఫక్రుద్దీన్, బుద్ధారెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, సోమశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఇస్వి శ్రీనివాసులు, మల్లేశ్వరప్ప, ఎన్‌బికె నాగరాజు, బిటి.శీన, మద్దికెర రామకృష్ణ, కారుమంచి, నారాయణపురం షాషావలీ, ఎమ్‌డి.హుస్సేన్, తిక్కన్న, నాగరాజు, టిడిపి సోషల్ మీడియా కార్యకర్త మదిరే శ్రీనివాస్ ఉన్నారు. **చిప్పగిరి** మండలం కుందనగుర్తి గ్రామంలో టిడిపి కన్వీనర్ లాయర్ షేక్షావలీ ఆధ్వర్యంలో సర్పంచి కొండా పురుషోత్తం అధ్యక్షతన 'సుపరిపాలనలో తొలి అడుగు' నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ పరిశీల కులు పూల నాగరాజు, మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు గ్రామంలోని పలు వీధుల్లో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఎంపిటిసి రజిని, సాగునీటి సంఘం అధ్యక్షులు ధనుంజయ, మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు, టిడిపి నాయకులు పాముల సన్నప్ప, మాజీ సర్పంచి భీమప్ప, శివలింగ, మాజీ ఎంపిటిసి నరసిం హులు, సంగాల భాస్కర్, సురేష్, మిరపకాయల చంద్ర, జనార్ధన స్వామి, బోగేష్, అంజి, జనసేన మండల అధ్యక్షులు చిరంజీవి పాల్గొన్నారు. **మంత్రాలయం**లోని సంత మార్కెట్ పాత ఊరులోనూ, మండలంలోని సూగూరు గ్రామంలోనూ 'సుపరిపాలనలో తొలిఅడుగు' నిర్వహించారు. టిడిపి యువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి, ఎన్.రాజా రెడ్డి ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. తెలుగు రైతు జిల్లా నాయకులు చావిడి వెంకటేష్, మంచాల సొసైటీ సహకార సంఘం డైరెక్టర్ డిసి.తిమ్మప్ప, పట్టణ ఇన్‌ఛార్జి బి.వరదరాజు లు, నాయకులు అశోక్ రెడ్డి, ఎంపిటిసి మేకల వెంకటేష్, నాయకులు నరసింహ, కె.రాఘవేంద్ర, డేవిడ్, రాజు పాల్గొన్నారు.

కౌతాళంలో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

ఆదోని

చిప్పగిరి

మంత్రాలయం

కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు : సిపిఎం

ఆత్మకూర్, బేతంచెర్ల, డోన్ సిపిఎం ఆధ్వర్యంలో కేరళ మాజీ సిఎం అచ్యుతానందన్ చిత్ర పటానికి నివాళ్ళర్పిస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి - ఆత్మకూర్

కమ్యూనిస్టు ఉద్యమ యోధులు, సిపిఎం అగ్ర నేత వి.ఎస్. అచ్యుతానందన్(102) మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి, కేరళ ప్రజలకు తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసురత్నం, సీనియర్ నాయకులు ఎ. రాజశేఖర్‌లు అన్నారు. వి.ఎస్ అచ్యుతానందన్ మృతి సందర్భంగా పట్టణంలోని డాక్టర్ ఏ. ధనుంజయ మీటింగ్ హాల్‌లో పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సంతాప సభ నిర్వహించారు. అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ లర్పించారు. సమర్థవంతమైన నాయకుడిగా పేరొందిన అచ్యుతానందన్ కేరళలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని కొనియాడారు. నాయకులు మాట్లాడుతూ.. అస్పిన్‌వాల్ కంపెనీలో పని చేస్తున్న సమయంలో కొబ్బరి పీచు కార్మికులందరినీ సంఘటితపరిచిన నేత అచ్యుతానందన్ అన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహ నాయక్, ఆత్మకూరు మండల కార్యదర్శి పి సుధాకర్, సీనియర్ నాయకులు ఏం రజాక్, సీనియర్ పాత్రికేయులు జోసెఫ్ చంద్రశేఖర్, మా బాష, డి. రామ్ నాయక్, ఏ. సురేంద్ర, వీరన్న, సామేలు, రవి, అంబయ్య, శిలార్, మల్లయ్య, ముర్తుజా, పుల్లయ్య, శీను, జబీవుల్లా, ఖాదర్, లింగస్వామి పాల్గొన్నారు.

బేతంచెర్ల : కమ్యూనిస్టు యోధుడు కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్ పోరాటాలు చిరస్మరణీయమని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ సాదిక్ హుస్సేన్, వై ఎల్లయ్య, వి సుబ్బరాయుడు అన్నారు. పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో వైబి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎం మధు శేఖర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బి రామాంజనేయులు, ఎస్ కాజా హుస్సేన్, మద్దిలేటి స్వామి, వేణుగోపాల్, ధనుంజయుడు, సంజీవ నాయుడు, డి రాజు, శ్రీనివాసులు, మద్దయ్య, ఒంటె కాజా, నాగరాజు పాల్గొన్నారు.

డోన్ : కేరళ మాజీ సిఎం, సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు వి.ఎస్.అచ్యుతానందన్(102) మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం సీనియర్ నాయకులు కొండయ్య, పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, పట్టణ మండల కమిటీ సభ్యులు శివరాం, భాస్కర్ రెడ్డి, చిన్న రహిమాన్, రామాంజనేయులు, నాగ మద్దయ్యలు అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సంతాప సభ నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళ లర్పించారు. కార్యక్రమంలో సిపిఎం, ఐద్వా నాయకులు షమీం బేగం, శరీనా, రాజ్ కుమార్, ఖాజా హుస్సేన్, మాధవి, చాముండేశ్వరి, బిబి, నక్కిహరి, అశోక్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల ఏర్పాట్లకు ప్రతిపాదనలు పంపండి : ఎంఇఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని ఆయా పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతుల ఏర్పాట్లకు ప్రతిపాదనలు పంపాలని ఎంఇఒ సుభాన్, ఎంపిడిఒ సుమిత్రమ్మలు పేర్కొన్నారు. స్థానిక ఎంఆర్‌సి భవనంలో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం విద్యా వికాసం సాధికార సమావేశంలో భాగంగా మోడల్ ప్రైమరీ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీర్లతో మంగళవారం సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. మీ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులపై నివేదిక తయారు చేసి మాకు అందిస్తే ఆ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపించి పాఠశాలలను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలలకు రంగులు వేయించాలని కొందరు ప్రధానోపాధ్యాయులు సమావేశంలో గుర్తు చేశారు. వాటి ప్రతిపాదనలు తయారు చేసి మాకు ఇవ్వాలని ఎంఇఒ, ఎంపిడిఒలు ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం మండలంలోని మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని వారు పరిశీలించారు. మెనూ ప్రకారమే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. అనంతరం నందికొట్కూర్ తహశీల్దార్ శ్రీనివాసరావు 25 బెడ్ షీట్లను పంపియడంతో మోడల్ స్కూల్ వసతి గృహంలోని విద్యార్థినులకు ఎంపిడిఒ సుమిత్రమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 మురళీమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్‌రావు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని నంద్యాల రూరల్ సిఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం సంత జూటూరు గ్రామంలో సాయంత్రం ఏడు గంటలకు ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఉద్యోగాల పేరిట, అనేకమంది మోసాలకు పాల్పడుతున్నారని, అన్నదాత సుఖీభవ పథకం మీకు వచ్చిందా లేదా అని ఫోన్ లిఫ్ట్ చేసి మీ డేటాను తీసుకొని మీ ఖాతాలోని మొత్తాన్ని ఖాళీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతంలోని కుటుంబాలు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నారు. ఎలాంటి నేరాల పట్ల ఆకర్షితులు కాకుండా ఓపికతో వచ్చిన స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకోవాలన్నారు. జగన్ మోహన్ మాట్లాడుతూ.. హెల్మెట్ కచ్చితంగా ధరించాలని తమ కుటుంబాలకు ఆసరాగా ఉన్న మీరు రోడ్డు ప్రమాదాలలో ఏదైనా జరిగితే కుటుంబాలు అంధకారంలోకి నెట్టబడతాయని ఇలాంటి పరిస్థితిని రాకుండా కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు ఎలిమెంట్ వాడాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి ఎలగల రామచంద్రుడు, గ్రామ పెద్దలు బి శివరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంత జూటూరు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న నంద్యాల రూరల్ సిఐ

నిధుల గోల్‌మాల్‌లో ఇద్దరు అరెస్టు : డిఎస్పీ

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు అటవీ డివిజన్ కార్యాలయంలో జరిగిన నిధుల గోల్‌మాల్‌లో ఇద్దరిని అరెస్టు చేసినట్లు డిఎస్పి రామాంజి నాయక్, సిఐ రాము పేర్కొన్నారు. ఎఐగా నిధులు నిర్వహిస్తూ ఇటీవల పదవీ విరమణ పొందిన ఎ. చాంద్ బాషాపై నిధుల గోల్మాల్ విషయం డిఎఫ్ఒ సాయిబాబా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఈ విషయంపై విచారణ చేపట్టిన డిఎస్పి మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేసు పూర్వాపరాలను వివరించారు. అటవీ శాఖ కార్యాలయంలో దాదాపు రూ. 4కోట్లు 37 లక్షల 65 వేల వరకు నిధులు దుర్వినియోగం అయినట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఇందుకు సంబంధించి ఏడు మందిపై కేసు నమోదు చేయగా ఎఐ చాంద్ బాషా తమ్ముడు మక్బూల్ బాషా, పులిపాటి వెంకట శివయ్య అనే వ్యక్తులను అదుపులో తీసుకొని కోర్టులో హాజరు పరిచామన్నారు. పదవీ విరమణ పొందిన చాంద్ బాషా 2017 నుండి 31.7.2024 వరకు ప్రతి ఏడాది బైర్లూటి నుండి చెక్ పోస్ట్, లింగాల గట్టు చెక్ పోస్ట్, శిఖరం చెక్ పోస్ట్ పార్కింగ్ ప్రదేశాలు, సాక్షి గణపతి వద్ద ప్రజల నుండి వసూలు చేసిన డబ్బులు బ్యాంకులో జమ చేశారన్నారు. అయితే చాంద్‌బాషా బ్యాంకుల్లో అకౌంట్‌కు పంపాల్సిన డబ్బులు ఏఎస్ చాంద్ బాషా తెలివిగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కు చెందిన డబ్బులను కొంత మంది తన కుటుంబ సభ్యులకు, తన ముఖ్య అనుచరుల ఖాతాలోకి బదలాయించారని తమ విచారణలో వెల్లడిందన్నారు. ఈ కేసులో పూర్తిస్థాయి విచారణ జరుగాల్సి ఉందన్నారు. ఈ కేసుకు సంబంధించిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని కోర్టు ముందు హాజరు పరిచామని తెలిపారు.

మహిళా సంక్షేమమే లక్ష్యం : కలెక్టర్

ప్రజాశక్తి - పాణ్యం

మహిళల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పకడ్బంధీ చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. నంద్యాలలో మహిళా శక్తి కరణ సెల్ ద్వారా ఏపీ రాష్ట్ర మహిళా కమిషన్ నిర్వహించిన మహిళల హక్కులు, సంక్షేమం అనే అంశంపై మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆర్జీఎం ఇంజనీరింగ్ విద్యార్థినీలు, అధ్యాపకులు పాల్గొన్నారన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, ఆర్జీఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్‌లు మాటాడారు. మహిళలు శక్తికరణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. మహిళల హెల్ప్ లైన్లు, ప్రభుత్వ పథకాలు, మహిళా సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై విద్యార్థినీలు అవగాహన పొందారన్నారు. కార్యక్రమంలో నంద్యాల ఏఎస్‌పి జావలి ఆల్ఫాన్స్, అధ్యాపకులు శాంతల, శ్వేత, శక్తికరణ సెల్ కో-ఆర్డినేటర్ హరిత, విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - కొత్తపల్లి

సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపిడిఒ మేరి సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బదిలీలపై వచ్చిన డేటాంట్రీ ఆపరేటర్లకు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో ఆమె మంగళవారం సమావేశం నిర్వహించారు. ముందు వారి విధి, విధానాలు వివరించారు. ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలన్నారు. సచివాలయానికి వచ్చిన ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. 10 గంటల సమయానికి ముఖహాజరు వేయాలని సూచించారు. సమయానికి రాకపోయిన విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. కార్యాలయాల నుంచి సొంత పనులపై వెళ్తే మూమెంట్ రిజిష్టర్లో నమోదు చేయాలని సూచించారు.

జల్ జీవన్ మిషన్ పరిశీలన

ప్రజాశక్తి - పాములపాడు

మండల కేంద్రమైన పాములపాడు, ఎర్రగూడురు గ్రామంలో జరిగిన జల్జీవన్ మిషన్ ద్వారా జరిగిన పనులను నేషనల్ ఎక్స్‌పర్ట్ సరోజిత్ సఖియా మంగళవారం పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో ఆఫీస్‌లో జరిగిన మీటింగ్‌లో జల్ జీవన్ మిషన్ ద్వారా వేసిన ఇంటింటికి కులాయి నీటి కనెక్షన్, ట్యాంకుల గురించి వివరించారు. జల్జీవన్ మిషన్ ద్వారా ప్రతిరోజు ఇంటింటికి శుద్ధమైన తాగునీరు సరఫరా అవుతుందా లేదా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. అలాగే నీటి ట్యాంకు శుభ్రతపై ఆర్డబ్ల్యుఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచి ఎం. భాగ్యమ్మ, నందికొట్కూరు ఆర్డబ్ల్యుఎస్ డిఇ శ్రీనివాసరెడ్డి, ఆత్మకూరు ఆర్డబ్ల్యుఎస్ డిఇ ఉమాకాంత్ రెడ్డి, ఎంపీడీవో ఎన్. చంద్రశేఖర్, ఎస్. సువర్తల, ఆత్మకూరు ఆర్డబ్ల్యుఎస్ ఎఇ ఎస్. పకీరయ్య, ల్యాబ్ కెమిస్ట్ కె. ప్రసాద్, పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు యుటిఎఫ్ ఘన సన్మానం

ప్రజాశక్తి - ప్యాపిలి

ప్యాపిలి మండలానికి పదోన్నతిపై వచ్చిన ఉపాధ్యాయులందరిని యుటిఎఫ్ శాఖ మంగళవారం ఘనంగా సన్మానించింది. మండలానికి 22 మంది ఉపాధ్యాయులు పదోన్నతిపై రావడానికి కృషి చేసిన మండల విద్యాధికారులకు, సీఆర్పీ రామాంజనేయులుకు, ఇటీవలి రిటైర్ అయిన ఇక్బాల్ బాషాకు యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సర్వజ్ఞ మూర్తి, సుబ్బారాయుడు, రఘునాయక్, శాంతి ప్రియ, అబ్దుల్ లతీఫ్, యుటిఎఫ్ డోన్, ప్యాపిలి నాయకులు గోపాల్, లక్ష్మీనాయక్, రమేష్ నాయుడు, మద్దిలేటి, సాలయ్య, నరసింహయ్య, షేక్షావలి, మహబూబ్ బాషా, రహీం, శాంతి ప్రియ, మదన్ గోపాల్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాములపాడు

కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు. సుపరిపాలనలో-తొలి అడుగులో భాగంగా మండలంలోని మిట్టకందాల గ్రామంలో టిడిపి మండల నాయకుడు జి. హరి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మిట్టకందాల మాజీ సర్పంచి, టిడిపి మండల నాయకుడు- జి. హరి ప్రసాద్ యాదవ్ ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో సన్మానించి ఆహ్వానం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాయకులు అధికారులతో కలిసి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ని సందర్శించారు. బడిలో పిల్లలకు ఉడికి, ఉడకని గుడ్డు, అన్నం పెడుతున్నారని, అనారోగ్యం పాలుతున్నారని తల్లిదండ్రులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వంట ఏజెన్సీపై త్రిసభ్య కమిటీతో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒను ఎమ్మెల్యే ఆదేశించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో ప్రభుత్వం పెట్టిన మెనూ ప్రకారమే నాణ్యమైన భోజనం అందించాలని, లేని ఎడల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పఠాన్ బాబు, ఎస్ఐ కే. సురేష్ బాబు, ఎంపిడిఒ ఎన్. చంద్రశేఖర్, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లికార్జున, వీఆర్వో ముర్తుజా, మండల కన్వీనర్ జి. రవీంద్రారెడ్డి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు, ఎర్రగూడూరు హరినాథ రెడ్డి, శివ శంకర్ స్వామి, వెంకట నాగేశ్వరరావు, జూటూరు పూసల కృష్ణ, రాయపాటి గోవిందు, పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు పాటించాలి : ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

సమావేశంలో మాట్లాడుతున్న ఇఒ శ్రీనివాసరావు

వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు ఆదేశించారు. మంగళవారం పరిపాలన భవనంలో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈవో మాట్లాడుతూ వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన ముందు జాగ్రత్తలు అన్నిటినీ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎక్కడ కూడా చెత్తాచెదారాలు ఉండకుండా విస్తృత పారిశుధ్య పనులు చేపట్టాలని పారిశుధ్య విభాగాన్ని ఆదేశించారు. క్షేత్ర పరిధిలో ఎక్కడ కూడా వర్షపు నీరు నిలవ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదే విధంగా దోమలు ప్రబలకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. శాస్త్ర ప్రమాణాలను అనుగుణంగా నీటిని క్లోరినేషన్ చేస్తుండాలన్నారు. ముఖ్యంగా మంచినీటి కలుషితం కాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర పరిధిలో ట్యాంకులు అన్నిటిని క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. మంచినీటి ట్రీట్మెంట్ ప్లాంట్ నందు ప్రతిరోజు కూడా టిడిఎస్ తనిఖీ చేయాలన్నారు. దేవస్థానం వైద్యశాల అవసరమైన మందులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అవసరాలను బట్టి ఆయా మందుల ఇండెంట్ లను ముందస్తుగానే వైద్యశాల విభాగాన్ని అందజేయాలని వైద్యశాలలో పనిచేస్తున్న అపోలో డాక్టర్లను ఆదేశించారు. అదేవిధంగా వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత వివరాలు గురించి తెలియ చేయాలని అన్నారు. సమావేశంలో డిప్యూటీ కార్య నిర్వహణ అధికారిణి ఆర్. రమణమ్మ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు నరసింహారెడ్డి, అన్ని విభాగాల సహాయ కార్య నిర్వహణ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె తాత్కాలికంగా వాయిదా

- నేటి నుండి విధుల్లోకి వాటర్ వర్కర్స్, ఉద్యోగులు

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

గత పది రోజులుగా మున్సిపల్ వాటర్ వర్క్స్ కార్మికులు, అప్కాస్ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు తాత్కాలిక బ్రేక్ పడింది. మున్సిపల్ శాఖ మంత్రి రాష్ట్ర నాయకత్వానికి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర నాయకత్వం ఆదేశాలతో సమ్మె ను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ వాటర్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు ప్రకటించారు. బుధవారం నుండి యధాతదంగా విధులకు హాజరు అవుతామని ఆ యూనియన్ నాయకులు జిల్లా నాయకులు భాస్కరచారి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్, సహాయ కార్యదర్శి దుర్గన్న తెలిపారు. గత పది రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం కేవలం రూ.3500 మాత్రమే జీతం పెంచిందని మిగిలిన సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. రాష్ట్ర నాయకత్వం మిగిలిన సమస్యలపైన మున్సిపల్ మంత్రి తో మాట్లాడగా త్వరలోనే మిగిలిన సమస్యలు పరిష్కారానికి దృష్టి పెడతామని తెలిపినట్లు పేర్కొన్నారు. సిఐటియు పట్టణ కార్యదర్శి కేఎండి గౌస్ తో కలిసి మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయంలో ఉదయం మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

యువకునిపై పెద్దపులి దాడి

ప్రజాశక్తి - కొత్తపల్లి

యువకుడిపై పెద్దపులి దాడి చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. కొత్తపల్లి మండలంలోని సదరం పెంట గూడెంకు చెందిన గిరిజన చెంచు యువకుడు పులిచెర్ల అంకన్న వరిపొలం సాగు చేసుకుంటూ జీవన సాగిస్తున్నాడు. వరి పొలంలో మందు పిచికారి కోసం సోమవారం తన పొలానికి తన అత్త మామ తో వెళ్ళాడు పని చేసుకుంటు సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో యువకుడు బహిర్భూమికి పొదల్లోకి వెళ్లాడు. అంతలోనే పొదలచాటు ఉన్న పెద్దపులి అతనిపై హఠాత్తుగా దాడి కి పాల్పడింది. దింతో యువకుడు పెద్దగా కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్న బంధువులు గట్టిగా కేకలు వేయడంతో పెద్దపులి పారిపోయింది. అప్పటికే అంకన్న పై పులి పంజా తన చేతికి రాసుకో పోవడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. గాయపడిన గిరిజన యువకుడిని చికిత్స నిమిత్తం ఆత్మకూర్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు వైద్యశాలకు వెళ్లారు. గిరిజన యువకుడ్ని అడవిలోకి ఎందుకు వెళ్లావని ప్రశ్నించారు. అందుకు వారి కుటుంబ సభ్యులు మా జీవనాధారం అడవిలోనే ఉందని అక్కడి కాకుంటే ఎక్కడికి వెళ్లాలని ఫారెస్ట్ అధికారులను నిలదీశారు. మా పొలాలను అడవి ప్రాంతం నుంచి దిగువకు భూములు కేటాయిస్తే అడవిలోకి వెళ్ళమని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు.

వాగ్దానాలు నెరవేర్చడంలో విఫలం : మాజీ ఎమ్మెల్యే శిల్పా

ప్రజాశక్తి - గోస్పాడు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో విఫలం అయ్యారని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ అనే నినాదంతో మండలంలోని దీబగుంట్ల గ్రామంలో మంగళవారం పిపి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్సీపి విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, రాష్ట్ర మాజీ మార్కెట్ అధ్యక్షుడు పి పి నాగిరెడ్డి ఎంపీపీ ఆర్థర్ సైమన్లు హాజరై మాట్లాడారు. ఎన్నికల సమయంలో అధికారాన్ని చేజిక్కించుకోవాలన్న లక్ష్యంతో 143 వాగ్దానాలను చేసిన కూటమి ప్రభుత్వం ఏడాదిలో ఎన్ని వాగ్దానాలను నెరవేర్చారో ప్రజల సమక్షంలో చెప్పాలని డిమాండ్ చేశారు. తల్లికి వందనం కింద బడికి వెళ్లే పిల్లలు ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ 15 వేల రూపాయల చొప్పున ఇస్తానని చెప్పి రాష్ట్రంలో మొదటి సంవత్సరం తల్లికి వందనం కంటే ముందు తండ్రికి ఇంధనం (మందు) ఇచ్చాడని, ప్రతి రైతుకు రూ. 20వేల ఇస్తానని చెప్పి ఇంతవరకు ఆ ఊసే లేదన్నారు. ఉచిత ఇసుక అన్నారు మరి ఈ రోజున రవాణా ఖర్చుల పేరుతో అధిక వసూళ్లు చేస్తున్నారని విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాడు రాష్ట్రంలో 60 వేల మంది మహిళలు, బాలికలు అదృశ్యమయ్యారని కేంద్ర ఇంటలిజెన్స్ రిపోర్ట్ ఇచ్చిందని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పై అసత్యపు ఆరోపణలు చేశాడని, మరి ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎంతమంది మహిళలను రక్షించి తీసుకువచ్చారో లెక్క చెప్పాలని, ఒకవేళ తీసుకురాలేక పోతే ఎందుకు వెనక్కి తీసుకురాలేకపోయారో సమాధానం చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో పీపీ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రహ్లాద రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు బెక్కెం. రామసుబ్బారెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే అవసరం : బీసీ రాజారెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

విజేతను అభినందిస్తున్న మాజీ సర్పంచి రాజారెడ్డి

కరాటే ఆత్మ రక్షణ, శారీరక దృఢత్వాన్ని పెంచుతుంది మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి అన్నారు. ఈ నెల 20న కడప పట్టణంలో జరిగిన నేషనల్స్ సౌత్ ఇండియా కాంపిటీషన్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులను పట్టణంలోని బీసీ రాజారెడ్డి తన కార్యాలయంలో మంగళవారం అభినందించారు. కడపలో జరిగిన కరాటే సౌత్ ఇండియన్ కాంపిటీషన్‌లో బనగానపల్లె మండలం పలుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు లక్ష్మీప్రియ, పద్మప్రియ, మైథిలి, భవిత, సిద్ధార్థ గౌడ్, పల్లవి, మోహిత్‌లు పాల్గొని ప్రతిభ చాటి విజేతలుగా నిలిచారు. ఇద్దరు గోల్డ్ మెడల్, మరో ఇద్దరు రజత పతకాలు, మిగిలిన వారు సిల్వర్ మెడల్స్ సాధించారు. కరాటే మాస్టర్ బాషా, కరాటే మాస్టర్ చంద్రమోహన్ గౌడ్ ఆధ్వర్యంలో కరాటే విజేతలు బిసి రాజా రెడ్డిని కలిశారు. బిసి రాజారెడ్డి విజేతలకు మెడల్స్ వేసి సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థి దశలోని ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరమన్నారు. కరాటే నేర్చుకోవడంతో ఆత్మ రక్షణతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. భవిష్యత్తులో జరిగే మరిన్ని పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచి బనగానపల్లెకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులను కరాటే లో ప్రోత్సహిస్తున్న మాస్టర్లను ఆయన అభినందించారు. కార్యక్రమంలో చోటు, ఫిదా పాల్గొన్నారు.

ఫతేహాల్‌లో భార్గవ్ రామ్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : నియోజకవర్గంలోని దొర్నిపాడు మండలం డబ్ల్యూగోవిందిన్నె గ్రామంలో పీర్ల జర్రల ఫతేహాల్‌లో టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ మంగళవారం పాల్గొన్నారు. భార్గవరామ్ గ్రామానికి చేరుకోగానే టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పీర్ల జార్రల కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మూల పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచి బాలయ్య, యూసుఫ్, సుబ్బయ్య పాల్గొన్నారు.

నందీశ్వరునికి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - మహానంది : మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన నందీశ్వరుడికి ప్రదోషకాలంలో అభిషేకం, అర్చన, పూజలు అర్చకులు, వేద పండితులు ఆలయ అధికారులు వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఆషాఢ బహుళ త్రయోదశి, మహాప్రదోషం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు.

అభివృద్ధికి సహకరించండి : మున్సిపల్ కమిషనర్

ప్రజాశక్తి - బేతంచర్ల : గ్రామీణ ప్రాంత ప్రజల అభివృద్ధికి సంబంధిత అధికారులు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ కోరారు. ఎంపిపి కార్యాలయంలో మంగళవారం సూపరింటెండెంట్ దస్తగిరి బాబు అధ్యక్షతన పీ4పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తింపజేసేలా సంబంధిత అధికారులు తారతమ్యాలు పాటించకుండా అర్హులైన వారికి వర్తింప చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ సోమశేఖర్, డిప్యూటీ తహశీల్దార్ మారుతి, స్థానిక రాజకీయ నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు ఉన్నం చంద్రశేఖర్ చౌదరి, పోలూరు రాఘవరెడ్డి, షేక్షావలి చౌదరి, సుధాకర్ చౌదరి, ఆంజనేయులు, భీమేష్ రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి ఘన సన్మానం

ప్రజాశక్తి - బనగానపల్లె : పట్టణంలోని తెలుగు పేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసి పిఎస్ హెచ్ఎంగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడు సి. కృష్ణయ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. ప్రతాప్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. పాఠశాలలో 8ఏళ్లపాటు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా ఎనలేని సేవలు అందించి పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన సి. కృష్ణయ్యను ఉపాధ్యాయ బృందం అభినందించింది. హెచ్ఎం ప్రతాప్ మాట్లడుతూ పాఠశాలలో గతంలో పని చేసిన లక్షణ మూర్తి, ఎవిఎస్ శర్మ, ప్రస్తుతం పదోన్నతి పొందిన కృష్ణయ్య ఉపాధ్యాయులు కష్టపడి పని చేసి పాఠశాల అభివృద్ధికి కారకులయ్యారని, విద్యార్థుల సంఖ్య పెరగడంతో ప్రస్తుతం ఏడుగురు ఉపాధ్యాయుల స్థాయికి పెరిగిందన్నారు. కెజిబివి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకన్న, కొండపేట పాఠశాల ఇన్‌చార్జీ హెచ్ఎం సతీష్, యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సత్య ప్రకాష్, జిల్లా నేత దస్తగిరిలు కృష్ణయ్య చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో తెలుగు పేట పాఠశాలకు చెందిన ఉపాధ్యాయ బృందం శ్రీదేవి, పుష్పలత, అబ్దుల్ షరీఫ్, అబ్దుల్లా బదూనాయక్, హరిప్రసాద్, లక్ష్మీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ జెండా స్వీకరణ దినోత్సవం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణంలో జాతీయ జెండా స్వీకరణ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అప్సా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు అమీర్ బాషా ఆధ్వర్యంలో పట్టణంలోని అరుణోదయ యుపి స్కూల్‌లో హెచ్ఎం ఇమామ్ హుస్సేన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు జాతీయ జెండాలతో ప్రదర్శన చేస్తూ భారత మాతాకీ జై, మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలు చేశారు. ఆయన మాట్లాడుతూ 1947 జులై 22న భారత రాజ్యాంగ సభ త్రివర్ణ పతాకాన్ని జాతీయ పతాకంగా ఆమోదించిన రోజును జాతీయ జెండా స్వీకరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. జాతీయ జెండా రూపకర్త, తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ పింగళి వెంకయ్యను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబుదే : గంగుల

ప్రజాశక్తి - చాగలమర్రి : ప్రతి రంగానికి చెందిన ప్రతి ఒక్కరినీ మోసం చేసిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో వైఎస్సార్సీపి నాయకులతో మంగళవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో అనేక హామీలు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి బాబులాల్, ఎంపీపీ వీరభద్రుడు, వైస్ ఎంపీపీ రఫి, రాష్ట్ర సేవాదల్ కార్యదర్శి రమణ, చక్రం షబ్బీర్, ఎంపీటీసీలు పత్తినారాయణ, లక్ష్మీరెడ్డి, వెంకటరామయ్య, వైసిపి నాయకులు జగదీశ్వరరెడ్డి, మల్లికార్జునరెడ్డి, శేషురమేష్, మద్దూరు దస్తగిరి, షబ్బీర్, రామగురివిరెడ్డి, ముల్లా ఖాదర్‌బాష, అంకాలరెడ్డి, గేట్లమాబు, మాబున్నున్న, షబ్బీర్ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి - డోన్ : డోన్ బస్టాండ్ ప్రాంగణంలో బుధవారం 'డయల్ యువర్ డిఎం'ను ఉదయం 11.00 గంటల నుండి 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఏపిఎస్ఆర్టిసి డోన్ డిపో మేనేజర్ ఎం. శశిభూషణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు, ప్రజలు తమ సమస్యలు, సలహాలు, సూచనలను ఫోన్ నెం. 9959225795కు కాల్ చేసి తెలపాలని ఆయన కోరారు.

నకిలీ ఎరువులు అమ్మితే చర్యలు

ఆర్‌డిఒ భరత్ నాయక్

ప్రజాశక్తి-పత్తికొండ

రైతులకు నకిలీ ఎరువులు పిచికారి మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని పత్తికొండ ఆర్‌డిఒ భరత్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం పత్తికొండ పట్టణంలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పత్తికొండ మండల వ్యవసాయ అధికారి వెంకట రాముడు ఆధ్వర్యంలో పత్తికొండ ఆర్‌డిఒ భరత నాయక్ ఫర్టిలైజర్ షాపును ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం ఆర్‌డిఒ భరత నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఎరువులు, పిచికారి మందులు అమ్మాలని అన్నారు. కొనుగోలు చేసిన ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, రైతుకు మాయమాటలు చెప్పి నకిలీ పిచికారి మందులు అంటగడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. షాపుల్లో ధరల పట్టిక తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీదేవి, మండల వ్యవసాయ విస్తారణ అధికారి రియాజ్ బాష, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, వేదికపై రాఘవేంద్ర, తదితరులు

కొత్త పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు రాఘవేంద్ర, అబ్దుల్లా డిమాండ్ చేశారు. మంగళవారం కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర, అబ్దుల్లా మాట్లాడుతూ కొత్త పింఛన్ల మంజూరు కోసం వేలాది మంది అర్హులైన వృద్ధులు వితంతువులు, వికలాంగులు ఎదురుచూస్తున్నారని అన్నారు. అనేకమంది భర్తను కోల్పోయిన వితంతువులు ఏ ఆసరా లేక ఇబ్బందులు పడుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేస్తుందని, ఆశతో ఎదురు చూస్తుంటే సంవత్సరం పూర్తి చేసుకుని సంబరాలు చేసుకుంది తప్ప పింఛన్ గురించి మాట్లాడటం లేదని అన్నారు. ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ల మంజూరు చేస్తామని 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ పింఛన్ ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాట రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే అర్హులైన వారందరినీ కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రకాష్ ,డివైఎఫ్ఐ నాయకులు విశ్వనాథ్, గోవర్ధన్, సాయి, కిరణ్,రఫీ తదితరులు పాల్గొన్నారు.

మా జీవితాలను పభుత్వం నాశనం చేస్తోంది

ఎస్‌వి మోహన్‌రెడ్డికి ఎపి టూరిజం ఉద్యోగుల విన్నపం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్‌లో గత 23 సంవత్సరాల నుంచి కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులు కర్నూలు జిల్లా వైసిపి అధ్యక్షులు ఎస్‌వి మోహన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ గత 23 సంవత్సరాల నుంచి సంస్థకు ఆదాయం తీసుకొచ్చే విధంగా తాము చాలీచాలని జీతాలతోనే కృషి చేశామని అన్నారు. నేడు టూరిజం శాఖను ప్రైవేటు వారికి అప్పగిస్తూ తమ జీవితాలకు తీరని సోకం మిగిల్చారని తెలిపారు. ఎస్‌వి మోహన్‌రెడ్డి బదులిస్తూ తొలగించిన ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యో గులను తిరిగి తీసుకొని ప్రభుత్వమే టూరిజం శాఖను నిర్వహించాలని ఉద్యోగులు న్యాయమైన కోరికను వైసిపి బలపరుస్తుం దన్నారు. ఈ విషయం పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయ పరమైన సహాయం కూడా తీసుకోవడానికి ఒప్పిస్తానని తెలిపారు. ఉద్యో గులను ఇబ్బంది పెట్టే విధానానికి కూటమి ప్రభుత్వం స్వస్తి పల కాలని లేకుంటే రాష్ట్రస్థాయిలోతీవ్రమైన వ్యతిరేకతకు గురికావాల్సి వస్తుం దని హెచ్చరించారు.

మహిళల సమస్యలను పట్టించుకోండి

-మహిళా కమిషన్ చైర్ పర్సన్‌కు ఐద్వా వినతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రాయపాటి శైలజకు సమస్యలు వివరిస్తున్న ఐద్వా నాయకులు

కర్నూలు జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ రాష్ట్ర చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజకు ఐద్వా ప్రతినిధి బృందం వినతి పత్రం సమర్పించింది. వినతి పత్రం ఇచ్చిన వారిలో శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మల, ఐద్వ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.అరుణ, ఎన్.అలివేలు, జిల్లా కోశాధికారి సుజాత ఉన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో రోజురోజుకు మహిళల పట్ల దాడులు, దౌర్జన్యాలు, లైంగిక వేధింపులు, హింస పెరుగుతుందన్నారు. జరుగుతున్న ఘటనలపై పటిష్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు ముందస్తు నివారణ చర్యలు కూడా తీసుకొని మహిళలకు రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం, గంజహళ్లి గ్రామంలో బాలికపై జరిగిన అత్యాచార ఘటన అత్యంత దుర్మార్గమైనదన్నారు. అత్యాచారం చేసిన వ్యక్తి భార్యనే స్వయానా బాలికను బహిర్భూమి కంటూ తీసుకుని వెళ్లి, తన భర్తకు అప్పజెప్పిందన్నారు. బాలిక కేకలతో చుట్టుపక్కల ఉన్న జనాలు అప్రమత్తమయ్యారని, క్షణకాలంలోనే అక్కడి నుండి అప్పటికే సిద్ధంగా ఉన్న మరో ఇద్దరు వ్యక్తులు ఈ అత్యాచారం చేసిన నిందితుడిని ఊరు దాటించారన్నారు. ఇది ఒక సెక్స్ మాఫియా పన్నాగంలా స్పష్టమవుతోందన్నారు. ఇంతటి ఘటనకు సైతం కేసు నమోదు చేయడానికి, అరెస్టు చేయడానికి ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆదోని మండలం, నాగనాతహళ్లి అనే గ్రామంలో ఒక మహిళ అందులోనూ దళితురాలు తమ భూమిని కొనుక్కుంటుందా అనే వివక్షతో ఆమె పొలంలో ఉండగానే పట్టపగలు ట్రాక్టర్‌తో గుద్ది చంపించారన్నారు. పెద్దకడుబూరు మండలం కళ్లకుంట గ్రామంలో తన కు మారుడు కులాంతర వివాహం చేసుకున్నాడని, ఆ కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేశారన్నారు. గ్రామం బయట బతుకుతూనే గ్రామంలో ఉన్న తన పొలం పాడు పడకుండా దున్నిద్దామని గ్రామానికి వచ్చిన మహిళను అత్యంత పాసవికంగా లాక్కెళ్ళి గ్రామ నడిబొడ్డున కరెంటు స్తంభానికి కట్టి, గ్రామంలో కరెంటు తీసి బట్టలూడదీసి కొట్టారన్నారు. ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ నైటీలు వేసుకొని స్టడీకి రావాలంటూ వేధించిన పిఇటికి అందుకు సహకరించిన ప్రిన్సిపల్ వార్డెన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యంగా తిరుగుబాటు చేశారన్నారు. పగిడ్యాల మండలంలో పసిపిల్లపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనలో ఇప్పటికీ అమ్మాయి ఆచూకీని సైతం కనుక్కోలేక పోయారన్నారు. కౌతాళం మండలంలో గవర్నమెంట్ స్కూల్ టీచర్ పైన అత్యాచార ప్రయత్నం చేస్తే స్థానిక మహిళలు ప్రతిఘటించారన్నారు. భావితరాన్ని తయారు చేయాల్సిన ఉపాధ్యాయురాలు నేడు అజ్ఞాతంలోకి వెళ్లిన పరిస్థితి ఉందన్నారు. ఇలా రోజుకోచోట నిత్యకృత్యంలా మహిళలపై అఘా యిత్యాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఘటనలపై ఎప్పటికప్పుడు స్పందించి అధికారులు చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వడంతో పాటు, ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుని, మహిళలకు రక్షణ కల్పించాలన్నారు.

23, 24 తేదీల్లో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని గడియారం హాస్పిటల్ అడ్డా కార్మికుల సమావేశం భవన నిర్మాణ కార్మిక సంఘం నగర ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎపి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ ఖాజా పాషా, నగర ఉపాధ్యక్షులు అబ్దుల్ దేశాయి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. పనిని బట్టి పని అడ్డా కార్మికులు ఆర్‌ఎస్‌రోడ్డు, షరీఫ్‌నగర్, బిర్లగడ, చెన్నమ్మ సర్కిల్, వీకర్ సెక్షన్ కాలనీ,గడియారం హాస్పిటల్ ,నగర అడ్డాల దగ్గరవందలాదిమంది పనుల కొరకు అడ్డాను చేరుకొని వివిధ ప్రాంతాలకు పనులకు వెళుతూ ఉంటారన్నారు. పనుల కొరకు గంటల తరబడి వేచి ఉంటారన్నారు. అడ్డా ప్రాంతంలో కార్మికులకు ఎలాంటి వసతి సౌకర్యం లేదని ప్రభుత్వం కార్మిక శాఖ కార్మికులు ఉండే అడ్డాలలో షెడ్లు నిర్మించి టాయిలెట్స్ తాగునీరు ఏర్పాటు చేసి కార్మికులకు పనులు కల్పించాలన్నారు. మా పని కాదు అన్నట్లుప్రభుత్వం కార్మిక శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. పేరుకే కార్మిక శాఖ ప్రభుత్వం ఉంది తప్ప కార్మికుల సంక్షేమం గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు కార్మికులకు ఉన్నటువంటి సంక్షేమ బోర్డును నిలుపుదల చేసిందన్నారు. ఈనెల 23-24 తేదీలలో ఉదయం 10 గంటలకు పాత గుంటూరు యాదవ్ బజార్ శ్రీకృష్ణ కళ్యాణ మండపంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు నిర్వహించబోతున్నామన్నారు. ఎపి భవన , ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలో కార్మికుల సమస్యల పరిష్కారం సంక్షేమబోర్డుపునరుద్ధరణ కోసం పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతామని తీర్మానం చేయబోతున్నామన్నారు. భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదంచేయాలన్నారు.

మహా ప్రస్థాన సేవలపై సమీక్ష

-సప్తవర్ణ దుప్పట్లు రోజుకొకటి మార్చాలి

-జిజిహెచ్ సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిజిహెచ్ సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహాప్రస్థాన సేవలు , పేషంట్ల స్వచ్ఛ సప్తవర్ణ దుప్పట్ల సేవల (లెనిన్‌క్లాత్)పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మహా ప్రస్థాన సేవలపై సంబంధించిన సిబ్బందితో ఆరా తీశారు. డెత్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆసుపత్రిలో చనిపోయిన వారికి ఏ విధంగా తరలిస్తున్నారు వాటి వివరాలు తదితరు అంశాలపై సమీక్షించి సిబ్బంది సేవలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మహా ప్రస్థాన డ్రైవర్లు డ్యూటీలో ఉన్న వారు ఎవరైనా స్పందించకపోతే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో ఎవరైనా మరణించిన వారిని వెంటనే అటెండ్‌అయ్యే విధంగా చూసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రి దుప్పట్లపై సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలోని పలు విభాగాలలో రోగులకు స్వచ్ఛ సప్తవర్ణ దుప్పట్ల సేవలపై ఆరా తీశారు. దుప్పట్లు ప్రతిరోజు ప్రతి కలర్‌లను ఐడెంటిఫికేషన్ చేసి ప్రతి దినం ఒక కలర్ లాగా ఏడు రోజులు ఏడు కలర్ల దుప్పట్లను రోగులు వినియోగించాలని ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలలో ప్రతికలర్ గల దుప్పట్లు అందుబాటులో ఉండేటట్లు చూసుకోని, పలు ప్రాంతాల విభాగాలలో ఏడు రోజులు ఏడు కలర్ల దుప్పట్లను ప్రతిరోజు చేంజ్ చేస్తూ ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాములు, ఇన్‌చార్జ్ సి ఎస్‌ఆర్‌ఎంఒ డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ సిఎస్‌ఆర్‌ఎంఒ డాక్టర్ పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి, మహాప్రస్థానం మేనేజర్ హఫీజ్, లియో టెక్ ప్రాసెస్ సూపర్వైజర్ ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణ ప్రాంగణం కూల్చిందెవరు..?

-కూల్చారా..శిథిలమైందా...తేల్చేదెవరు? -నెల కావస్తున్నా అటెవరూ చూడలేదు !

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ మండలం బురాన్ దొడ్డిలో గ్రామ పెద్దలుగా చెలామణి అవుతున్న కొందరు వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా ప్రయాణికుల ప్రాంగణం కూల్చి నేలమట్టం చేశారు. ఈ ఘటన జరిగి నెలకావస్తున్నా ఎంపిడిఒ, పంచాయతీ సిబ్బంది, కనీసం సర్పంచి కూల్చడం వెనుక కారణాలేంటి అని అడిగిన వారికీ ప్రాథమిక స్పందన చూప లేదు. 2008-09 మధ్య అప్పటి ఎంపి కెఇ.కృష్ణమూర్తి ప్రత్యేక నిధులు రూ 1.5 లక్షలతో ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్‌ను నిర్మించారు. ఆ వెంటనే పంచాయతీకి అప్పజేప్పి వినియోగంలోకి తెచ్చారు. అయితే పదిహేడేళ్ళకే శిథిలం అయ్యిందన్న సాకుతో కూల్చారా? మరేమైనా కారణముందా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ప్రాంగణం ఏమాత్రం శిథిలం కాలేదని, ఒక కోణంలో గ్రామంలో పెత్తనం కోసమని మరొక కోణంలో గుడి నిర్మాణం కోసమని వార్తలు వినిపిస్తున్నాయి. ఎవరికో ఒకరికి పెచ్చులూడి పడి గాయాలు అయ్యాయని చెబుతున్నారు తప్ప వారెవరో తెలియదు. దానిని మరమ్మతులు చేస్తే వినియోగించుకోవడానికి వీలుగా ఉందన్న విషయాన్ని గ్రామస్తుల ఆలోచనల నుండి ప్రక్కదారి పట్టించారు. పంచాయతీ నుండి ప్రాథమిక తీర్మానం , కూల్చిన సామాగ్రి పంచాయతీకే చెందాలి... కానీ గత నెల 25న నేల మట్టం చేసినను ఇంతవరకు స్పష్టత లేని సంఘటన గానే ఉందని చర్చసాగుతోంది

బురాన్‌దొడ్డిలో నేలమట్టమైన ప్రయాణ ప్రాంగణం

ప్రసూతి విభాగాన్ని పరిశీలించిన మహిళా చైర్‌పర్సన్

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలోని ప్రసూతి విభాగాన్ని సందర్శించారు. మంచి వైద్యం, వసతులు మహిళలకు అందుతున్నాయని పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మహిళా ఆర్.శైలజ ప్రసూతి భాగాన్ని సందర్శించి అక్కడ పేషంట్లతో మాట్లాడి మీకు వైద్యము వసతులు సరిగా ఉన్నాయా అని విచారించారు .వారు సక్రమంగా వైద్యం ,వసతులు ఉన్నాయని తెలిపారు. అక్కడే ఉన్న మెడికల్ పీజీ, హౌస్ సర్జన్ విద్యార్థులను కూడా విచారించారు. వారు కూడా సౌకర్యాలు మాకు అనుకూలంగా ఉన్నాయనిచ ఎటువంటి సమస్యలు లేవన్నారు. డెలివరీకి వచ్చిన 19 ఏళ్ల అమ్మాయిని విచారించారు. త్వరగా వివాహమైనందున గర్భం ధరించినట్లు డాక్టర్ తెలిపారు. ఇంకొకరు బెడ్‌పైన ఉన్న మహిళ గురించి విచారించారు. ఆవిడ డెంగీ వ్యాధితో బాధ పడుతున్నందున వైద్యం చేస్తున్నామని డాక్టర్ తెలిపారు. జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పక్కనే ఉన్నందున అక్కడి నుంచి కూడా దాదాపు 40 శాతం వైద్యం కోసం జిజిహెచ్ కు వస్తారని తెలిపారు. పట్టణంలోని అన్ని ప్రైవేట్ వైద్యశాలలు డెలివరీ క్రిటికల్ కేసులను జిజిహెచ్ కు మాత్రమే పంపిస్తారని, అందువలన ఆ సమయంలో మేము కూడా తప్పని పరిస్థితులలో సిజేరియన్ ద్వారా ప్రసవం చేస్తున్నామని తెలిపారు. ఈ విధమైన కేసులు దాదాపు 40 శాతం దాకా ఉంటాయని వివరించారు. అనంతరం లేబర్ రూములను సందర్శించి అక్కడున్న వారితో అందుతున్న వైద్య సదుపాయాల గురించి ఆరా తీశారు. ఆస్పత్రిలోని రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందించాలని, డాక్టర్లు పారిశుధ్య సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించాలని సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లుకు సూచించారు. డాక్టర్ వెంకట నారాయణ, డాక్టర్ శివ బాల, ఐసి డిఎస్ పిడి నిర్మల, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

సూపరిన్‌టెన్‌డెంట్‌తో వివరాలు తెలుసుకుంటున్న ఆర్.శైలజ

టిడ్కో గృహాల అభివృద్ధికి చర్యలు

మౌలిక సదుపాయాలకు కమిషనర్‌కు లబ్ధిదారుల వినతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

టిడ్కో గృహాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కమిషనర్ పి.విశ్వనాథ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జగన్నాథ గట్టుపై ఉన్న టిడ్కో గృహాలను పరిశీలించి, నివాసితులతో మాట్లాడారు.విద్యుత్ దీపాలు, రేషన్ దుకాణం, బస్సు సౌకర్యం, పోలీస్ ఔట్ పోస్ట్, ప్రాథమిక పాఠశాల, సచివాలయం, అర్బన్ హెల్త్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, సదరు సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, టిడ్కో ఇఇ సూర్యనారాయణ, డిఇఇ రవి గుప్తా, స్పెషలిస్ట్ అధికారులు పెంచలయ్య, మధు, ఎఇ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారికి సన్మానం

ప్రజాశక్తి-సి బెళగల్

సిబెళగల్ పశు వైద్యశాల వైద్యులు ప్రవీణ్ కుమార్ ఇటీవల లద్దగిరికి బదిలీ అయ్యారు. మంగళవారం ఇక్కడి పశు వైద్య సిబ్బంది, గొర్రెల మేకల పాడి రైతులు, పోలకల్ పశు వైద్యులు రిచర్డ్ సమక్షంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పశువులకు వచ్చే వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులను సంప్రదించి ఉచితంగా మందులు అందుకోవాలన్నారు. పాడి మెరుగుదల చెందితేనే పశు వైద్య శాలలు అందుబాటులోకి వస్తాయని లేదంటే పాడి కనుమరుగయ్యే అవకాశం ఉందని ఆసక్తి పెంచుకోవాలన్నారు.